నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
1 ఆగస్టు 2024
తెలంగాణ ప్రాంతీయం



# జనరల్ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**మంచిర్యాల టౌన్ జూలై 31 (నినాదం న్యూస్ )**

మంచిర్యాల పట్టణ ప్రాంతంలో గల జనరల్ ఆసుపత్రిని జులై 30 రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వైదురాలు ఎస్ అనిత ఆసుపత్రిని సందర్శించి జ్వరాలతో బాధపడుతున్న రోగుల వివరాలను తెలుసుకున్నారు. ఎన్ని రోజుల నుండి జ్వరం వస్తుంది రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి తెలుసుకొని తగు సూచనలను చేశారు. అదేవిధంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వైద్యాధికారులు ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ మున్సిపల్ పంచాయతీరాజ్ ఐసిడిఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకొని వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోని పారామెడికల్ సిబ్బంది మరియు వైద్యులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి రోగులను గుర్తించి చికిత్స చేయాలని ప్రైవేట్ ఆసుపత్రులలో నమోదయ్యే రోగుల వివరములను ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని పరిసరాల పరిశుభ్రత ఇళ్ల స్థలాల చుట్టుప్రక్క గల శుభ్రత మరియు ప్రతి వారము ఫ్రైడే శుభ్రం చేయాలని ప్రతి ఇంటి వారు సెలవు రోజున వారి ఇంటి చుట్టూ ఇంట్లో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే మనము ఈ సీజన్లో వచ్చే వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త ఉంటారని తెలిపారు. ఇందులో శ్రీనివాస్ మూర్తి,బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

# ముల్కనూర్ పాల ఉత్పత్తులకు కొత్త లోగో

**- పాడి రైతులకు 11.57 కోట్ల బోనస్**

**భీమదేవరపల్లి జూలై 31 (నినాదం న్యూస్)**



ముల్కనూర్ స్వకృషి మహిళా డెయిరీ సభ్యులకు రూ.11.57 కోట్ల బోనస్ పంపిణీ చేయనున్నట్లు డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ తెలిపారు. బుధవారం సంఘ ప్రధాన కార్యాలయ ఆవరణలో 22 వ వార్షిక మహాసభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ముల్కనూర్ సొసైటీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరై మాట్లాడారు. నేడు 203 సంఘాలతో 24 వేల మంది సభ్యులతో 150 కోట్ల వ్యాపారం చేసే స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్వకృషి స్థానంలో ముల్కనూర్ పేరుతో నూతన లోగోను ఆవిష్కరించారు. అనంతరం అత్యధిక పాల పంపిణీ చేసిన సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం మారుపాటి భాస్కర్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు, ఆయా సంఘాల సభ్యురాలు, డెయిరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పల్లెలో 'స్థానిక' ఎన్నికల లొల్లి..



- అధికార కాంగ్రెస్ లో పెరిగిపోతున్న ఆశావాహులు
- ఆగస్టు -సెప్టెంబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం
- సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికలు
- నాయకుల ప్రసన్నం కోసం పాట్లు
- స్థానిక ఎమ్మెల్యే, మంత్రికి తలనొప్పిగా మారనున్న స్థానిక సంస్థల ఎన్నికలు
- బిఆర్ఎస్ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు వెనకడుగు
- సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు, రెండు రెవెన్యూ విభాగాలు, 475 గ్రామపంచాయతీలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతుండడంతో ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు లేదా సెప్టెంబర్ మాసాలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఇటీవల ప్రకటన చేయడంతో, ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు సైతం జారీ చేయడంతో గ్రామాలలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. రాష్ట్రవ్యాప్తంగా, అదేవిధంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న పల్లెల్లో సర్పంచ్ అభ్యర్థుల లొల్లి ప్రారంభమైంది. ఆశావాహులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు.

**మునగాల,జులై 31 (నినాదం న్యూస్):**

గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం పూర్తయి దాదాపు 6 మాసాలు కావస్తుంది. అదేవిధంగా ఎంపీటీసీ, జడ్పిటిసి ల పదవీకాలం జూలై 5 తో ముగిసిపోయింది. దీంతో పల్లెల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సర్పంచిగా, ఎంపీటీసీగా, జడ్పిటిసిలు గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు తమ తమ అధినాయకులను ప్రసన్నం చేసుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 3 రెవెన్యూ విభాగాలు(సూర్యాపేట,కోదాడ, హుజూర్ నగర్) 475 గ్రామపంచాయతీలు ఉన్నాయి. రాష్ట్రంలో 10 సంవత్సరాల తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలదోసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో స్థానిక సంస్థలలో పోటీ చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. సూర్యాపేట జిల్లాలో ఒక బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు(ఉత్తం దంపతులు) అందులో ప్రస్తుతం ఉత్తంకుమార్ రెడ్డి క్యాబినెట్ మంత్రిగా కొనసాగుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పార్టీ మంత్రికి, ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారే పరిస్థితితులు కనిపిస్తున్నాయి. ఎంతోకాలం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నాయకులు పోటీ కోసం తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు కూడా పోటీకి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీ నాయకులకు అభ్యర్థుల ఎంపిక తీవ్రతల నొప్పిగా మారే పరిస్థితిలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గ్రామాలలో ఎవరికి వారే గ్రూపులుగా -మిగతా 2లో

# ధర్మాసుపత్రిపై దయ చూపండి

- ప్రభుత్వ వైద్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి
- భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యులు వైద్య సిబ్బందిని నియమించాలి
- సిపిఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష



**భద్రాచలం జూలై 31 (నినాదం న్యూస్)**

నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో అతిపెద్ద చరిత్ర కలిగి ఉన్న 200 పడకల ఆసుపత్రి పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వీడాలని హాస్పిటల్‌లో పోస్టులన్నీ భర్తీ చేయాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరసన నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను భద్రాచలం ప్రముఖులు భద్రాద్రి కళాభారతి అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ నిరసన దీక్ష శిబిరాన్ని మాట్లాడుతూ ఈ హాస్పిటల్ కు చుట్టుపక్క ప్రాంతాల గిరిజన ప్రాంతాల ప్రజలుఅలాగే అనేకమంది పేదవారికి నిరంతరం అందుబాటులో ఉండి ఏజెన్సీ ప్రజల ప్రాణాలు రక్షిస్తుందని అన్నారు. అటువంటి ఏజెన్సీ సంజీవని గా పిలవబడే ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సమస్యపై సిపిఎం పార్టీ చేపట్టిన నిరాహార దీక్ష సబబేనని వెంటనే ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు డాక్టర్స్ ని ఇతర సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గతంలో కలెక్టర్ ని ఐటీడీఏ పీవో ని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ని కలిసి వినతి పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇక్కడున్న పరిస్థితులకు ప్రత్యక్ష సాక్షి స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడం వల్ల ఆయనే స్వయంగా వచ్చి డెలివరీలు చేసి అసెంబ్లీకి వెళ్ళటం జరిగిందంటేనే ఇక్కడున్న పరిస్థితికి అద్దం పడుతుందని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఈ ప్రాంత శాసన సభ్యులుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమస్యలపై చర్చించి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బందిని నియమించేలాగా చర్చించే బాధ్యత శాసనసభ్యులు వెంకటరావు పై ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే భద్రాచలం పట్ల గత ప్రభుత్వాలు నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించడం వల్లనే చిన్న గోదావరి వచ్చిన అనేక ప్రాంతాలు గోదావరి -మిగతా 2లో

# కాంగ్రెస్ అంటే పేదల ప్రభుత్వం

- జీవో 58,59 ప్రకారం భూ స్థల పట్టాల రెగ్యులరైజేషన్
- పాపన్నపేట మండలం లో 75 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణి
- నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**మెదక్ ప్రతినిధి జూలై 31( నినాదం న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని పేద ప్రజల పక్షం వైపు కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని,ఆరోగ్యమే మహా భాగ్యం అన్నట్టు నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరిని కాపాడుకునే బాధ్యత మాపై ఉందన్నారు. పార్టీ ప్రజల కోసం పాటూ పడుతూ ప్రజలకు అవసరమైన పూర్తిస్థాయి వైద్యాన్ని అందిస్తామన్నారు. అంతేకాకుండా కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పేద ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటున్నామన్నారు. మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం పాపన్నపేట మండలం లోని తుల్జా భవాని ఫంక్షన్ హాల్ లో 75 మంది లబ్ధిదారులకు జీవో 58, 59 లో రెగ్యులరైజేషన్ చేసి స్థల పట్టాలను అందజేశారు. తదనంతరం పాపన్నపేట మండలంలోని లక్ష్మినగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దుర్గయ్యకు ఆరోగ్య చికిత్స నిమిత్తం 90 వేల రూపాయల ఎల్.ఓ.సి.ని అందజేశారు. ఆ తర్వాత మండలంలోని అర్హులైన కళ్యాణ లక్ష్మి బాధితులకు చెక్కులను అందజేశారు.



# అ'పూర్వ' కలయిక ఓ తీపి జ్ఞాపకం




**చేవెళ్ల జూలై 31(నినాదం న్యూస్):**
చేవెళ్ల మండలం చన్వల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1991-1996 లో చదివిన విద్యార్థులు 28 సంవత్సరాల తర్వాత చేవెళ్ల మండల కేంద్రంలోని ఒక ఫామ్ హౌస్ వారి కలయికకు వేదిక అయింది. 28 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికలో పాఠశాలలో వారి పాత తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని ఒకరినొకరు కరచాలనం చేసుకున్నారు. వారి విలువైన సమయాన్ని కొన్ని గంటల పాటు కేటాయించి ఆనందంగా గడిపారు. వారి వారి కుటుంబాల పరిస్థితులను,యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. పూర్వ విద్యార్థులలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామన్నారు.పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ..28 సంవత్సరాల తర్వాత చదువు చెప్పిన విద్యార్థులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి బలవంత రెడ్డి అనంతం, పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్ రెడ్డి నరేందర్ రెడ్డి ఎర్ర గోపాల్ యాదవ్ శివారెడ్డి మల్లేష్ విష్ణువర్ధన్ రెడ్డి నర్సింలు సత్య శివారెడ్డి జంగయ్య సుధాకర్ రెడ్డి బాలరాజు పాండు పుష్పమ్మ శ్రీలత సునీత సంధ్య అనిత తదితరులు పాల్గొన్నారు.

## నాగారం నూతన ఎస్ఐగా ఐలయ్య

**తుంగతుర్తి,జులై 31(నినాదం న్యూస్):**
నాగారం మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఐలయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ ఐలయ్య మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.



## పాముల బారి నుండి రక్షణ కల్పించండి



**అల్వాల్, జూలై 31 (నినాదం న్యూస్)**
వర్షాకాలం వచ్చిందంటే చెరువుల పరిసరాల ప్రాంతాలు కాలనీ వాసులు పాములతో సతమతమవుతున్నారు. అల్వాల్ డివిజన్ రాజీవ్ వీకర్ సెక్షన్ కాలనీ చెందిన కాలనీ వాసులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి తమ గోడును వినిపించారు. పాములు విష పురుగుల నుండి కాలనీవాసులను రక్షించాలని స్థానిక ఎమ్మెల్యే కు విన్నవించారు. రాజు వీకర్ సెక్షన్. భారతి నగర్ పరిసర ప్రాంతంలో ఏపుగా పెరిగిన చెట్లు పురాతన ఇండ్లు ఉండడంతో పాములకు నిలయ గా మారుతున్నాయి. ఏ క్షణాన పాములు వస్తాయో అని కంటికి కు నుకు లేకుండా రాత్రులు గడపవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే మర్రి రాశేఖర్ రెడ్డి రాజీవ్ వీకర్ సెక్షన్ చెందిన వాసులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూమున్సిపల్ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. నందికంట శ్రీధర్ ,రహమత్ ఖాన్ ,గౌస్ ఖాన్,సయ్యద్ ఆరిఫ్ పాల్గొన్నారు.

# పల్లెల్లో 'స్థానిక' ఎన్నికల లొల్లి..

(మొదటిపేజీ తరువాయి..)
విడిపోయి తమ తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.
ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే ఆశావాహుల సంఖ్య రోజుకి పెరిగిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి తమ పార్టీ క్యాడర్ను సన్నద్ధం చేస్తున్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పథకం అమలు చేయడం వల్ల ప్రస్తుతం వాతావరణం గ్రామాలలో ఉన్న పలువురు కాంగ్రెస్ ప్రముఖులు, నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తమకు అనుకూలంగా ఉంటాయని ప్రతిపక్ష పార్టీలు అభిప్రాయపడుతున్నాయి. తొందరలో సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమకు ఏదో ఒకటి పోటీ చేయడానికి రాకపోతుందా... అనే ఆశతో జిల్లా వ్యాప్తంగా పల్లెల్లోని నాయకులు ఎదురుచూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో నాయకులు గ్రూపులుగా ఏర్పడి తమ తమ పలుకుబడితో ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. నియోజకవర్గ నాయకులు, ఎమ్మెల్యే, మంత్రుల దృష్టిలో పడటానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

**జడ్పిటిసి, ఎంపీపీలకు తీవ్ర పోటీ**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జడ్పీటీసీలు, ఎంపీపీ(ఎంపీటీసీలు) అభ్యర్థులకు తీవ్రస్థాయిలో గిరాకీ నెలకొంది. జిల్లా వ్యాప్తంగా 23 జడ్పిటిసి స్థానాలు ఉన్నాయి. నాయకులు వీటికోసం కూడా తీవ్రస్థాయిలో పోటీ పడుతున్నట్లు సమాచారం. అదేవిధంగా ఎంపీపీగా అవకాశాల కోసం అభ్యర్థులు తమ వర్గ అభ్యర్థులతో పోటీ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి.

**కష్టపడ్డవాళ్ళని, గుర్తించే పార్టీ కాంగ్రెస్ పార్టీ**
**- కొప్పుల జైపాల్ రెడ్డి, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు .**



గడిచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన లో కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్న ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకుంటుందని రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ వారికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మాతో పదేపదే చెబుతున్నారని అధికారం ఉన్న లేకున్నా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం. ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదు.

# ధర్మాసుపత్రిపై దయ చూపండి

(మొదటిపేజీ తరువాయి..)
ముంపుకు గురవుతున్నాయని స్లూయిసులు దగ్గర లీకేజీలు పూడ్చుడంలో గాని మోటర్లు పెట్టడంలో గాని ఇరిగేషన్ సిబ్బంది సరైన చర్యలు తీసుకోకపోవడం వలన 50 అడుగుల కే కొత్త కాలనీఏ ఏం సి కాలనీలో వరద నీరు ప్రవహిస్తుందని విమర్శించారు. వరద పర్యటనకు వచ్చినటువంటి రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఒక చుక్క కూడా భద్రాచలంలో నీట మునగనివ్వనని చెప్పినందున ఆ దిశగా చర్యలు చేపట్టాలని నర్సారెడ్డి డిమాండ్ చేశారు. ఇ ప్పటికైనా భద్రాచలం పట్ల వివక్షను విడనాడి ఏరియా ఆసుపత్రిలో వైద్యులను నర్సులను ఇతర సిబ్బందిని వెంటనే నియమించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అలాగే ఇక్కడ పనిచేస్తున్న సానిటేషన్ కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని ఆ వేతనాలను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఆసుపత్రి సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలను ప్రజాసంఘాలను స్వచ్ఛంద సంఘాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. సిపిఎం చేస్తున్న నిరాహార దీక్ష శిబిరానికి లైన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వర రావు సీనియర్ లైన్ మెంబర్ యోగి సూర్యనారాయణ ర ఫాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప ఫాస్ట్ సెక్రెటరీ డి రాజు తదితరులు సంఘీభావం తెలుపగా సాయంత్రం దీక్షను ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి రోటరీ క్లబ్ కార్యదర్శి విద్యాసాగర్ ట్రెజర్ శ్రీనివాస్ నిమ్మరసం ఇచ్చి విరివింపజేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట్ రామారావు ,పి సంతోష్, లీలావతి , పట్టణ కమిటీ సభ్యు,డి లక్ష్మి, నాగరాజు, కుంజ శ్రీను ,లక్ష్మణ్ ,ఫిరోజ్, కోరాడ శ్రీను, రత్నం భూపేందర్, రవి,డి రాఘవయ్య, కనక శ్రీ , కుంజా విజయ ,వెంకన్న, ఆది, పోసి ,సక్కుబాయి, సుశీల, లక్ష్మణ్, సరోజినీ,కాకారమణా, ఎస్కే చోటేమా, అలీమా, గణపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బిపిఎస్ ఒలింపియాడ్ స్కూల్

# విద్యార్థుల నాయకత్వ ప్రమాణ స్వీకార వేడుకలు




**కుత్బుల్లాపూర్, జులై 31 (నినాదం న్యూస్)**
చింతల్ వెంకటేశ్వర నగర్ లోని బిపిఎస్ ఒలింపియాడ్ స్కూల్లో బుధవారం పాఠశాల ఛైర్మన్ శ్రీ టివిఆర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల నాయకత్వ ప్రమాణ స్వీకార వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదర్ థెరిస్సా పాఠశాల కరస్పాండెంట్ మౌని ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల విద్యార్థులు నాయకులుగా ఎంపిక కాబడిన వారిని అభినందించారు. అనంతరం ఆమె నాయకత్వంలో ఎన్నికైన విద్యార్థినీ, విద్యార్థుల చేత ప్రమాణ స్వీకారం చేయించి, బ్యాడ్జీలు అందజేసి ప్రశంసించారు. విద్యార్థి దశలోనే ఎన్నికల పోటీలు నిర్వహించి ఎన్నికల పట్ల, ఎన్నుకోబడిన నాయకత్వం పట్ల అవగాహన కలిగించాల్సిన బాధ్యత పాఠశాలల యాజమాన్యానికి, ఉపాధ్యాయులపై ఉన్నదని టి. కోటిరెడ్డి వివరించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలి




**బెల్లంపల్లి జూలై 31 (నినాదం న్యూస్)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను,సంబంధిత సిబ్బందిని నియమించి కార్మికులకు,వారి కుటుంబాలతో పాటు కార్మికేతర కుటుంబాలకు సింగరేణి యాజమాన్యం అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించాలని సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు.మందమర్రి ఏరియాలోని శాంతిఖని గని వద్ద సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత మూడు నాలుగు దశాబ్దాల పాటు మెయిన్ ఏరియా ఆసుపత్రితో పాటు ఐదు డిస్పెన్సరీలతో కార్మికులకు,వారి కుటుంబాలకు వైద్య చికిత్సలు అందించిన బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి నేడు సింగరేణి యాజమాన్య సంస్కరణలో దీనావస్థితికి చేరుకుందన్నారు.100నుండి150పడకలుగా ఉన్న ఆసుపత్రి వార్డులన్ని మూసివేసి ఎమర్జెన్సీ వార్డుని జనరల్ వార్డ్ గా చేసి వైద్యసేవలు అందకుండా అవుటు పేషెంట్లను సైతం తక్కువగా చూపిస్తు పూర్తిగా మూసివేసి డిస్పెన్సరీ స్థాయికి దిగి జార్చిందని ఆరోపించారు.రిటైర్డ్ కార్మికులకు ఇప్పుడు పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబాలకు వైద్య సేవలు అందకుండా చేసే కుట్రలను బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుదన్నారు.ఆసుపత్రి పరిరక్షణ కమిటీ ఏరియా ఆసుపత్రి సందర్శనతోపాటు సంబంధిత జీఎం, ఆసుపత్రి సిబ్బందితో కలిసి దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందన్నారు.గత నెల రోజులుగా మూసిన ఫార్మసీని వెంటనే తెరవాలని, పూర్తిస్థాయిలో పారామెడికల్ సిబ్బందిని నియమించి,స్పెషలిస్ట్ వైద్యులను వెంటనే రిక్రూట్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు.కనుమరుగవుతున్న సింగరేణి ఏరియా ఆసుపత్రి మనుడను కాపాడుకునేందుకు కార్మిక లోకం ఆసుపత్రి పరిరక్షణ కమిటీతో కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.గురువారం నిర్వహించబోయే ఒకరోజు దీక్షలో గని కార్మికవర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు సిద్ధంశెట్టి రాజమౌళి,రత్నం అయిలయ్య,ఎండి ఒజియార్,ఎండి చాంద్ పాషా,టి మణి రాం సింగ్,అంబాల మహేందర్,నీరటి రాజన్న,గోగర్ల శంకర్,పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక బడ్జెట్‌ను కేంద్రం వెనక్కి తీసుకోవాలి

## వామపక్ష రైతు సంఘాల డిమాండ్

**కోదాడ, జూలై 31 (నినాదం న్యూస్):**

2024-25 సంవత్సరానికి పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసేసిందని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు స్థానిక కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి అనంతరం బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయడం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకు పూనుకుందని,రైతు కు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌ను సవరించాలని కేంద్ర ప్రభుత్వ%శీ% మోసపూరిత వైఖరినీ నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకోలేదని వారన్నారు. పైగా, ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టేందుకు పూనుకున్నద న్నారు. 14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థిక మంత్రి ప్రకటించారు. కానీ, స్వామినాథన్ కమీటి సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలి. అన్నారు కొనుగోలుకు చట్టబద్ధత కల్పించాలని,ఎరువుల సబ్సిడీకి కేటాయించాల్సిన పద్దుకు కోత విధించింది అన్నారు .కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం దేశంలో సగం మందికి పైగా ఉపాధిని చూపిస్తున్న వ్యవసాయ



రంగానికి నిధులు కేటాయించేందుకు కూడా సిద్ధం కావడం లేదు. రుణమాఫీ ప్రస్తావనే తీసుకురాలేదు. సహకార రంగాన్ని బడా కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నది. ఆహార సబ్సిడీగానీ, వడ్డీమాఫీ పథకానికి గానీ, వ్యవసాయ పరిశోధనలకు గానీ, పెరిగిన బడ్జెట్‌కు అనుగుణంగా కూడా నిధులు పెంచలేదన్నారు.

వడ్డీమాఫీ పథకానికి 2022-23 సంవత్సరంలో రూ.23,000ల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు రూ.22,600 కోట్లు మాత్రమే కేటాయిం చింది. రీసెర్చ్ కొరకు 2022-23 సంవత్సరంలో రూ.1836 కోట్లు ఖర్చుచేస్తే ఇప్పుడు రూ.1200 కోట్లు మాత్రమే కేటాయించారు. రీసెర్చ్ మొత్తాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్తున్నారు. పంటల భీమా పథకంలో కూడా నిధులు కోత పెట్టారు. ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకాన్ని భీమా కంపెనీలకు కాకుండా రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలన్న రైతుల డిమాండ్ నెరవేర్చే ప్రయత్నం చేయలేదు. రైతులకు పెన్షన్ ఇవ్వాలన్న డిమాండ్‌ను కూడా నెరవేర్చలేదున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు, ఇక్కడి నుండి ఎన్నికైన 8 మంది పార్లమె ంట్ సభ్యులు కేంద్రంపై ఒత్తిడి చేయాలని వార న్నారు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు ఐ ఎఫ్ టు యు జిల్లా సహాయ కార్యదర్శి ఒక్క వంతుల నరసింహారావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి సిఐటియు నాయకులు దాసరి శ్రీనివాస్ మొక్క వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుంచి పడి రైతు మృతి

**చొప్పదండి జులై 31 (నినాదం న్యూస్)**



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెదురుగట్ట గ్రామస్తుడైన జిల్లా శంకరయ్య (52) సంవత్సరాలు బుధవారం రోజున సాయంత్రం 4:30 కు హెచ్ ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ పై వ్యవసాయ పనులు చూసుకుని తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుండగా పాత ఎల్లమ్మ గుడి వద్దకు రాగానే అతను నడుపుతున్న మోటార్ సైకిల్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు కింద పడిపోయి తలకు రక్త గాయం అయ్యింది. వెంటనే అంబులెన్స్ లో హాస్పిటల్ కి తీసుకు వెళ్లగా అప్పటికే చనిపోయినాడు అని డాక్టర్ తెలిపినారు. కావున శంకరయ్య భార్య అయిన జిల్లల రాజేశ్వరి వయసు (48) ఫిర్యాదు మేరకు చొప్పదండి ఎస్ఐ అనూష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా తెలిపినారు.

## బ్యాంకు ముందు పింఛనిదారుల ఆందోళన




**అల్వాల్, జూలై 31 (నినాదం న్యూస్):**

అల్వాల్ పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ వారు ఆసరా పింఛన్లు అందజేయడానికి గత మూడు రోజుల నుండి సర్వర్లు పనిచేయడం లేదంటూ సమాధానం చెపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ సురేష్ ఆరోపించారు. బుధవారం అల్వాల్ పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయం ముందు వృద్ధులు వికలాంగులతో ఆయన కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ బ్యాక్ ఆఫ్ ఇండియా అల్వాల్ బ్రాంచ్ వారు గత మూడు రోజులుగా సర్వర్ డౌన్ అంటూ బ్యాంక్ అధికారులు వ్యవహరిస్తున్నారని, ఆసరా పించన్ లబ్ధిదారులను మూడు రాజు నుండి బ్యాంకు చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సర్వర్ డౌన్ ఉంటే మేమేం చేయిలంటూ సమాధానం చెప్తున్నారని, వికలాగులు, వృద్ధులు, వితంతువులు గత మూడు రోజుల నుండి పించన్ వస్తుందేమో అని బస్తీలలో, గల్లీల నుండి రూ 100 లు ఆటో చార్జీలు పెట్టుకొని రావడం జరుగుతుందని తెలిపారు. తీరా ఇక్కడకు వచ్చాక బ్యాంక్ సర్వర్ పని పనిచేయడం లేదని చెప్పడంతో నిరాశకు లోనై నిట్టూరుస్తున్నారని పేర్కొన్నారు. కావున బ్యాంకు అధికారులు ఇప్పటికైనా వెంటనే సర్వర్ లను బాగు చేయించి ఆసరా ఫించన్ లబ్ధిదారులకు పింఛన్ ఇవ్వాలని కోరుతున్నామని వెల్లడించారు.

## ఏవో గా బాధ్యతలు స్వీకరించని తహసిల్దార్

**మంచిర్యాల టౌన్ జూలై 31 (నినాదం న్యూస్ )**

మంచిర్యాల పట్టణ ప్రాంతంలో గల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహించిన వేణుగోపాల్ రిటైర్డ్ అయినట్టు సమాచారం.ఆయన స్థానంలో జనరల్ బదిలీల్లో భాగంగా మంచిర్యాల మండల తహసీల్దారుగా విధులు నిర్వర్తించిన కరమకొండ రమేష్ కు రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఏవోగా విధులు కేటాయించారు.కానీ ఆయన ఇంకా విధులు చేపట్టలేదని తెలిసింది.ఎందుకంటే ఆయన రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వర్తించడానికి ఇష్టంలేదని తెలిసింది.ఈ విషయమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో పిన్న రాజేశ్వర్ ని చరవాణి ద్వారా సంప్రదించగా ఆయన స్పందించలేదు.

## వారోత్సవాల వేల పలిమేలలో ఎస్ఐ ఆధ్వర్యంలో తనిఖీలు

**పలిమేల జూలై 31 (నినాదం న్యూస్):**

మావోయిస్ట్ వారోత్సవాల సందర్భంగా బుధవారం పలిమెల మండలంలోని సర్వాయిపేట గ్రామం వెలుపల పలిమెల తమాషా రెడ్డి వాహనాల తనిఖీలు చేపట్టారు. ముమ్మర వాహన తనిఖీల అనంతరం తమాషా రెడ్డి మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులు ఎవరు కన్పించిన మాకు సమాచారం అందించాలి అని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో అభివృద్ధి కి ఆటంకం కలిగించే బదులు జన జీవన స్రవంతిలో కలిసి అభివృద్ధి కి తోడ్పాటు అందించాలి అని సూచించారు. ఈ తనిఖీల్లో పలిమెల ఎస్ ఐ తో పాటు సివిల్ సిబ్బంది పాల్గొన్నారు



## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి పరామర్శ



**భీమదేవరపల్లి జులై 31 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రేణికుంట్ల శ్రీనివాస్ కుటుంబాన్ని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ బుధవారం పరామర్శించారు. పెద్ది వసంత ట్రస్ట్ సహకారంతో 50కిలోల చొప్పున బియ్యం అందజేసారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆడెపు వెంకటయ్య, గట్టు ప్రభాకర్, గడ్డ అయిలయ్య, మండల సమ్మయ్య, అరుకాల కొంరయ్య, గడిపె మొగిలి, మోరె ఎల్లమ్మ, వల్లెపు మహేందర్, తూముల రాజమౌళి, గడిపే బిక్షపతి, సుంచు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నూతన గవర్నర్‌గా విష్ణుదేవ్ వర్మ

**- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల జులై 31( నినాదం న్యూస్):**


తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ నియమితులై బుధవారం రాజ్ భవన్‌లో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన గవర్నర్ విష్ణుదేవ్ వర్మను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కలిశారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామ దేవతల ఆశీస్సులు అందరి పై ఉండాలి

**- చేవెళ్ల అసెంబ్లీ పామేన బీమ్ భరత్**

**చేవెళ్ల జులై 31( నినాదం న్యూస్):**
గ్రామ దేవతల చల్లని ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని, చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ ఆకాంక్షించారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో శ్రీ మైసమ్మ ,పోచమ్మ అమ్మ వార్ల బోనాల పండుగ ను వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ ప్రామేన భీమ్ భరత్ పాల్గొన్నారు. గ్రామం లోని ప్రజలు వారిని స్వాగతం పలికి శాలవ తో సత్కరించారు అనంతరం వారు ప్రతీక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామదేవతలు గ్రామంలోని ప్రతి ఒక్కరిని చల్లంగా చూడాలని, కోరారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ భార్గవ్ ,షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు ,, కావలి శ్రీనివాస్ , వెంకటేష్ గౌడ్ , కటిక సురేష్ , కృష్ణ , ఒగ్గు శంకరయ్య , కామారెడ్డి రాజు, పామేన రాజు , కామారెడ్డి శ్రీనివాస్ , ఒగ్గు నరేష్ , కావలి అరవింద్ మరియు గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయిపేటలో కమ్యూనిటీ ప్రోగ్రాం

**పలిమెల జులై 31 నినాదం**
కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ లో భాగంగా బుధవారం పలిమెల మండలంలోని సర్వాయిపేట గ్రామం ను పలిమెల తమాషా రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలిమెల మాట్లాడుతూ కొత్త వారిని గానీ, అనుమానాస్పద వ్యక్తులను గోదావరి దాటించవద్దని,కొత్త వారి సమాచారం తప్పకుండా పోలీస్ వారికి అందించాలని సూచించారు. అలాగే మావోయిస్టుల దుశ్చర్యల గురించి వివరిస్తూ వారికి సహాయం చేయడం ఆశ్రయం ఇవ్వడం చట్టరీత్య నేరం అని,వాటికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామం లోకి కొత్త వారు ఎవరైనా వస్తే వెంటనే పోలీస్ లకి సమాచారం అందించాలని తెలిపారు. గుడుంబాకు బానిస అయ్యి జీవితాలను నాశనం చేసుకోవద్దు అని, గుడుంబా అమ్మిన తయారు చేసిన సరఫరా చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఈ విషయం లో ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మహదేవ్ పూర్ పవన్ కుమార్ సివిల్ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# మన అగ్రిటెక్ కంపెనీ సబ్సిడీలో పరికరాల పంపిణీ

**- ఆధునిక పరికరాల మీద అవగాహనా కార్యక్రమం**

**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 31 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ మన అగ్రిటెక్ కంపెనీ అద్వర్యం లో బుధవారం లబ్ది అర్జున్ వారి పరికరాలు టిల్లర్లు, తైవాన్ స్ప్రేయర్స్, బాటరీ స్ప్రేయర్స్, ఇతర పరికరాలు రైతులకు సబ్సిడీ లో పరికరాలు పంపిణి చేస్తూ ఆధునిక పరికర మీద అవగాహనా సదస్సు పెట్టడం జరిగిందని, ఈ సందర్భంగా మన అగ్రిటెక్ ఎం డి రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సబ్సిడీ లో పరికరాలు తీసుకొని లబ్ది పొందాలని, రైతుల మేలుకొరకు, తమ వంతుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆయన ఆనందము వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకొని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్య అతిథులుగా ఛాంబర్ అఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మినేని రవీందర్ రెడ్డి, డైరెక్టర్స్,మార్కెట్ కమిటీ కార్యదర్శి నిర్మల,గ్రేడ్ 2 కార్యదర్శి రాము, మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకట్రావు, ఎనుమాముల పోలీస్ స్టేషన్ ఎస్ ఐ రాజు, మన అగ్రిటెక్ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసి హక్కుల కోసం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ లింగన్న

**- అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి**

**కోదాడ,జూలై 31(నినాదం న్యూస్) :**
ఆదివాసి గుడిసెలు ఉదయించిన అరుణ కిరణం కామ్రేడ్ లింగన్న అని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు. బుధవారం పట్టణంలోని లాల్ బంగ్లాలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పూనెం లింగన్న 5 వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడారు. సమాజ మార్పు కై సాగే పోరాటాలలో నేను సైతం అంటూ ప్రతిఘటన పోరుబాటలో కదిలిన వ్యక్తి. ఆదివాసీల హక్కుల కోసం, పోడు భూముల పరిరక్షణ కోసం ఇల్లందు ప్రాంతంలో పీడిత ప్రజల పక్షాన నిలిచిన పోరాడిన విప్లవ రణ తరంగం లింగన్న అని అన్నారు. 2018 జులై 31న గుండాల ప్రాంతంలో రోళ్ల గడ్డ అడవిలో పోలీసుల బూటకపు ఎన్ కౌంటర్ లో అమరత్వం చెందాడని గుర్తు చేశారు. పీడిత, తాడిత వర్గాల కోసం, అటవీ హక్కుల సంరక్షణ కోసం ప్రతిఘటన పోరాట పంథా వెలుగులో సమాజ విముక్తికై సాగిన బాటసారి అని కొనియాడారు. అతను అస్తమించినా అతని ఆశయ స్ఫూర్తి నిత్యం ప్రజలను చైతన్య పరుస్తుందని ,దోపిడీ పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించమని ముందుకు కదిలిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతులు నరసింహారావు, అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, విజయ్, మైసయ్య, రవితేజ,నరసింహారావు, కొండలు, ఖాసిం,రామారావు,వెంకన్న పాల్గొన్నారు.

# అరెస్టులకు భయపడేది లేదు

**బిజెపి మహిళా నాయకుల అరెస్టు అమానుషం. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్**

**కుత్బుల్లాపూర్, జూలై 31 (నినాదం న్యూస్)**
భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షురాలు రాజమని, డివిజన్ ప్రధాన కార్యదర్శి వసుంధర, ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గీత లను బుధవారం ఉదయం 6 గంటలకే జగద్గిరిగుట్ట పోలీసులు వచ్చి ముందస్తు అరెస్ట్ చేసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన మహిళ నేతలను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ అరచేతిని అడ్డుపెట్టి సూర్యుణ్ణి ఆపలేనట్టు పోలీసులు అరెస్టులతో ఉద్యమాలను అనుచలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా నేతలను ముందస్తు అరెస్టు చేయడం పోలీస్ స్టేషన్లో తరలించడం అమానుష చర్యగా అభివర్ణించారు. పోలీసుల అరెస్టులకు భయపడేది లేదని, అక్రమ అరెస్టులను ఖండిస్తూ గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, దీనికి కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రంగంపేట, డివిజన్ ఉపాధ్యక్షుడు గండి రాజు యాదవ్, డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్ రాము పటేల్, పోలీస్ స్టేషన్ కి వెళ్లి పరామర్శించడం జరిగింది.



# హమాలీ యూనియన్ నాయకులను విడుదల చేయాలి

**ముందస్తు అక్రమ అరెస్ట్ లను ఖండించండి : చొప్పరి శేఖర్**

**కేసముద్రం జూలై 31 (నినాదం న్యూస్)**
సివిల్ సప్లై కార్మికుల సమస్యలపై హైదరాబాద్ లో ఏఐటీయూసీ ఆద్వర్యంలో జరిగే ధర్నాకు వెళ్తుతున్న ఏఐటీయూసీ హమాలీ నాయకులను ముందస్తు అక్రమ అరెస్ట్ చేయడం సిగ్గుచేటని, ఈ అక్రమ అరెస్ట్ లను ఖండిస్తూ ఆరెస్ట్ చేసిన ఏఐటీయూసీ హమాలీ యూనియన్ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ మండల అధ్యక్షులు చొప్పరి శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు చొప్పరి శేఖర్ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ శ్రమను నమ్ముకొని నిరంతరం సివిల్ సప్లై రంగంలో పనిచేస్తున్నప్పటికి కార్మికుల జీవితంలో వెలుగులేదని, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉన్న హమాలీల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఈ రోజు సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ లో జరిగే ధర్నాకు వెళ్తున్న హమాలీ యూనియన్ నాయకులు వడ్డబోయిన లక్ష్మీ నరసయ్య, రాజభైన శ్రీను, బానోతు రాజు, బిచ్చు, శీను, గణేష, బిక్షపతి, బద్రు, అజ్మీర నరేష్ తదితరులను ముందస్త అరెస్ట్ చేయడం కార్మికుల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరిని అవలంభిస్తోందని దుయ్యబట్టారు. వెంటనే పాలక ప్రభుత్వాలు అరెస్ట్ చేసిన హమాలీ యూనియన్ నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మిక లోకం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.



# ధర్మదీక్ష గోడప్రతుల విడుదల



బెల్లంపల్లి జూలై 31 (నినాదం న్యూస్): మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఛలో ఢిల్లీ మాదిగ సంఘాల మహాకూటమి ధర్మదీక్షా గోడ ప్రతులను బుధవారం బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఢిల్లీలో నిర్వహించబోయే ధర్మదీక్ష కార్యక్రమం విజయ వంతం కావాలని, అదేవిధంగా వారి డిమాండ్లు కేంద్ర ప్రభుత్వం పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపి సిసి కార్యదర్శి చిలుముల శంకర్, మున్సిపల్ కౌన్సిలర్‌లు గెల్లి రాజలింగు, బొడ్డు విజయ, ఎన్ఎస్‌యుఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఆదర్శ్ వర్ధన్ రాజ్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంఛార్జి ఇరిగిరాల భాస్కర్ మాదిగ, మంచిర్యాల జిల్లా ఇంఛార్జి రేగుంట రాజలింగు, నాయకులు చింతల లోకేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# "నిలదీస్తే" నిర్బంధా లా?

**- అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు**

**- బీజేపీ రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి కావ్య గౌడ్**





చేవెళ్ల, జూలై 31 (నినాదం న్యూస్): ప్రభుత్వాన్ని నిలదీస్తే నిర్బంధించడ మేంటని, ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బీజేపీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి కావ్య గౌడ్ మండి పడ్డారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన బీజేపీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్‌ను చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ గ్రామంలో ఇంటి వద్ద గృహ నిర్బంధం చేసి చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కావ్య గౌడ్ మాట్లాడుతూ... ఇలాంటి అరెస్టులకు భయపడమని, మహిళలపై జరుగుతున్న అరాచకాలను భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

# విశ్రాంత ఉద్యోగులు సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలి

చింతపల్లి, జూలై 31 (నినాదం న్యూస్) పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సామాజిక కార్యక్రమాలలో పాల్గొని సమాజంలో ఉన్న రుగ్మతలను దూరం చేయడానికి తమ వంతు కృషి చేయాలని సిడిపిఓ .లావణ్య కుమారి అన్నారు. మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో టైపిస్టుగా పని చేస్తున్న అనుముల లక్ష్మణాచారి బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పదవీ విరమణ పొందిన లక్ష్మణాచారి కార్యాలయ సిబ్బందితోపాటు ఉద్యోగులకు ఎంతో సహకారం అందిస్తూ పని చేశారని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా లక్ష్మణాచారిని కార్యాలయ సిబ్బందితోపాటు బంధుమిత్రులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పదవీ విరమణ పొందిన లక్ష్మణాచారి తన సతీమణి హేమలత తో కలిసి కేక్ కట్ చేసి బంధుమిత్రులతో, అధికారులతో, కార్యాలయ సిబ్బందితో తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన విధి నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి లక్ష్మణాచారి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసూపర్వైజర్ లు సుగుణ, వసంత, అంజమ్మ, యశోద, పద్మ, విజయ లక్ష్మి, శశికళ, జ్ఞానేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ హిమవర్ధన్, ముస్తాక్, శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

# మన అగ్రిటెక్ కంపెనీ సబ్సిడీలో పరికరాల పంపిణీ

**ఆధునిక పరికరాల మీద అవగాహనా కార్యక్రమం**



వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 31 (నినాదం న్యూస్): గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ మన అగ్రిటెక్ కంపెనీ అధ్వర్యం లో బుధవారం లబ్ది అర్జున్ వారి పరికరాలు టిల్లర్లు, తైవాన్ స్ప్రేయర్స్, బాటరీ స్ప్రేయర్స్, ఇతర పరికరాలు రైతులకు సబ్సిడీ లో పరికరాలు పంపిణీ చేస్తూ ఆధునిక పరికర మీద అవగాహనా సదస్సు పెట్టడం జరిగిందని, ఈ సందర్భంగా మన అగ్రిటెక్ ఎండి రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సబ్సిడీ లో పరికరాలు తీసుకొని లబ్ది పొందాలని, రైతుల మేలుకొరకు, తమ వంతుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆయన ఆనందము వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకొని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్య అతిథులుగా ఛాంబర్ అఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మినేని రవీందర్ రెడ్డి, డైరెక్టర్స్, మార్కెట్ కమిటీ కార్యదర్శి నిర్మల, గ్రేడ్ 2 కార్యదర్శి రాము, మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకట్రావు, ఎనుమాముల పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజు, మన అగ్రిటెక్ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు ఐదురోజులు వర్ష సూచన..

**ఈ జిల్లాల్లో భారీ వానలు పడే ఛాన్స్..!**



తెలంగాణ రాష్ట్రంలో రాగల నాలుగైదు రోజుల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. రాగల మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వీచే అవకాశం ఉందని చెప్పింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఇక ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో గాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. గురువారం నుంచి శుక్రవారం వరకు పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయని పేర్కొంది. ఆగస్టు 3న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కేసముద్రం జూలై 31 (నినాదం న్యూస్): కేసముద్రం మండలానికి నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మురళీధర్ రాజ్‌ని మర్యాదపూర్వకంగా కలుసుకొని వారికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగె ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎన్నమాల మహేందర్ గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బైరు వెంకన్న గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎస్కే అమీర్ పబ్బతి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్‌లో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం...



కోదాద, జూలై 31 (నినాదం న్యూస్): అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ... ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన అతి గొప్ప వరం పౌర హక్కులు అన్నారు. వాటిని కాపాడి ప్రతి పౌరుడికి న్యాయం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. న్యాయం ధర్మం స్వేచ్ఛ అవకాశాలను అభ్యున్నతి కేవలం కొంతమందికే వర్తించకుండా సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగం హక్కులను రూపొందించి పొందుపరిచిందని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో కుల వివక్షత, అంటరానితనం, నిర్మూలనపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని ఆయన సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలు

భీమదేవరపల్లి జూలై 31 (నినాదం న్యూస్) హనుమకొండ భీమదేవరపల్లి మండలం లోని వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో జులై 28న కారు స్కూటీకి ఢీకొనగా స్వల్ప గాయాలైన ఘటన చోటుచేసుకుంది. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాయికల్ లో గల వాటర్ ఫాల్స్ కి వెళ్లి వస్తుండగా ఇన్నోవా కారు స్కూటీని ఢీకొనగా హనుమకొండ కు చెందిన రేవూరి కల్పన తేజస్వి అను మహిళలకు స్వల్ప గాయాలు అయ్యాయి. వారు జులై 30న వంగర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా శాయంపేట మండలం అప్పయ్య పల్లికి చెందిన ఇటుకల రోహిత్ పై కేసు నమోదు చేసినట్లు వంగర ఏఎస్ఐ ప్రకాష్ తెలిపారు.